తాకట్టు పెట్టి డిపాజిట్ చెల్లించి ఉ గంలో
చేరాడు బాలు. అందరి అభినందనల మ క్లర్క్
సీటులో కూర్చున్న బాలుకి ఎవరెస్టు ఖరం
ఎక్కినంత ఆనందాన్నిచ్చింది. ఆ ఆ దం
ఒక్కవారం రోజులే అని తెలీని బాలుకు రోజు
రోజుకు పని వత్తిడి పెరగడం నెమ్మది తెలి
సింది. ఫైనాన్స్ కంపెనీకి చెందినవేకాకుం ఓన
రుగారి ఇతర వర్కులకు చెందిన కా ాలు
టైపింగ్‌కు రావడంతో రోజు రాత్రి ఎ ుది,
తొమ్మిది అవడం, ఉద్యోగం ఇంత కష్టవ అని
పించింది. అయినా నెల కాగానే తీ న్న
రూ.800/- జీతం అతని అలుపుని కు
పెట్టి ఆనందాన్నిచ్చింది.

నెలలు గడిచేకొద్దీ బాలుపై పని త్తిడి
మరింత పెరిగింది. ఇన్‌టైమ్‌లో వర్కు ప్లీట్
చేయడం లేదని మందలింపులు, త వాత
మెమోలు అతని చేతికందాయి. సంవ రకాలం
పూర్తిచేసిన బాలుకు ఆ ఉద్యోగం చేయ ం తన
వల్ల కాదని తెలిపోయింది. తను మరొక ఉద్యోగం వెతుక్కుంటానని, తన డిపాజిగట్ సొమ్ము తన



కివ్వమని అడిగిన బాలుకు, యాజమాన్యం చెప్పిన సమాధానంతో ప్రాణం తోడేసినట్టయ్యింది. ఫీల్డ్ స్టాఫ్ దగ్గర తప్ప ఆఫీసుస్టాఫ్ దగ్గర మేము సెక్యూరిటీ డిపాజిట్ వసూలు చేయలేదనీ, అటువంటి డిపాజిట్ కట్టివుంటే రశీదు తీసుకురమ్మని తెలపడంతో బాలుకి ఏంచెయ్యాలో తెలీలేదు. ఉద్యోగం వచ్చిన సంతోషంతో తను కట్టిన డబ్బుకి రశీదు తీసుకోకపోవడం, అయినా ఇక్కడే పనిచేస్తున్న నీకు రశీదు లెందుకోయ్ అన్నవాళ్ళప్పుడు నోరు మెదపకపోవడంతో కళ్ళనీళ్ళ పర్యంతమయ్యింది. సంవత్సరం పాటు గొడ్డు చాకిరీ చేసిన తనకి తను కట్టిన డిపాజిట్ సొమ్ములోనించే నెల నెలా జీతాన్నిచ్చి పెద్ద ఉద్యోగాన్నిచ్చినట్టు ప్రవర్తించే ఇటువంటివారిని ఎవరేమి చేయగలరు. ఒక్క భగవంతుడు తప్ప. ఆక్రోశించింది బాలు అంతరాత్మ.

(ఇలాంటి కంపెనీలు ఎన్నో..బాలులాంటి అభాగ్యులెందరో)

**-కూచిమంచి నాగేంద్ర**
**(నర్సీపట్నం)**

# పశ్చాత్తాపం

**రేపుచేయబోయే ఇంటరు ్య కోసం అభ్యర్థుల అప్లికే షన్లు వున్న ఫైల్‌ని నా టేబుల్ ుద పెట్టాడు అటెండర్.**

దాన్నందుకుని పేపర్లు తిరగేస్తున్న నా అందులోని ఒక అప్లికేషన్ మనసు భగ్గుమనిమండేలా చేసింది.

వాడే... ముఖంలో మీసాలు రావడం మినహా పెద్ద మార్పేమీ లేదు. సన్నాఫ్ కె.శేషగిరి. ఆపేరు చూడగానే నా గుండె పెట్రోలు పోసినట్టు మరింత భగ్గుమంది.

ఒకప్పుడు వాళ్ళదీ మాదీ పక్క పక్క ఇళ్ళే. వాళ్ళ నాన్న మానాన్న స్నేహితులే. ఇద్దరు ఉమ్మడిగా వ్యాపారం చేసి నష్టపోయారు. మా నాన్న అది తన దురదృష్టమని మిన్నకుండిపోయారుగాని ఆ శేషగిరి మాత్రం వ్యాపారంలో నష్టం రావడానికి మానాన్నే కారకుడని నిందిస్తూ ప్రతిరోజూ గొడవ చేసేవాడు. అది ముదిరి ముదిరి ఆఖ



రికి రోడ్డెక్క దాకా వచ్చింది. మా నాన్న క సహించలేక ఇల్లమ్మేసి మమ్మల్ని
ఈ ఊరు తీసుకొచ్చేశారు. ఆ తర్వాత ప్పుడే ఆ రోగ్ పేరు..వాడి కొడుకు
ముఖం (ఫోటోలో) చూడడం. 'వెధ కి ఉద్యోగం కావాలట..ఉద్యోగం'
కసిగా ఆ కాగితాల్ని ఫైల్ నుండి వేరుచేసి వాయర్ సొరుగులో కుక్కేశాను. నా
పెదాలపై ప్రతీకారం తీర్చుకున్న పైశాచి ందం నాట్యం చేసింది.

సాయంత్రం నా ఆనందాన్ని మా న్నతో పంచుకోవడానికి అరగంట ముందే ఇంటికి బయల్దేరాను.

నాన్న ప్రశాంతంగా కూర్చుని పేపర్ చదువుతున్నాడు. నేను ఆయన దగ్గర కెళ్ళి ''నాన్నా ఇన్నాళ్ళకి మన పగ తీర్చుకునే అవకాశం వచ్చింది. దాన్ని సద్వినియోగం చేసుకున్నాను'' అని జరిగింది చెప్పాను వికృతంగా నవ్వుతూ.

మా నాన్న వెంటనే ''ఎంతపని చేశావురా?'' అని ''పాపం శేషగిరి చాలాకష్టాల్లో వున్నాడు. ఉద్యోగం లేక పోషించే దిక్కులేక దుర్భరంగా బ్రతుకుతున్నాట్ట. కాళ్ళూ చేతులు బాగా ఆడుతున్నప్పుడు వయసులో వున్నప్పుడు అహైతికంగా అమానుషంగా ప్రవర్తించాడు. ఇప్పుడు తను చేసిన తప్పులన్నీ ఒక్కొక్కటిగా గుర్తుకొచ్చి మానసికంగా చిత్రవధ ననుభవిస్తున్నాట్ట. ముఖ్యంగా నాపట్ల ప్రవర్తించిన తీరు పదే పదే తల్చుకుంటూ, భగవంతుడు తనకు సరైన శిక్ష విధించాడని కుమిలిపోతున్నాడట. నా స్నేహితుడు చెప్పాడు. వయసులో వున్న మనిషి మృగంలా ప్రవర్తిస్తాడు. వయసుడిగి శక్తినశించినప్పుడు చేసిన తప్పులు అనుక్షణం గుర్తుచేసి అత్మప్రశాంతంగా వుండనియ్యక పశ్చాత్తాపంతో దహించుకుపోయేలా చేస్తుంది. నేను ఏ చీకూచింతా లేకుండా నా వృద్ధాప్యాన్ని ఆనందంగా గడుపుతున్నానంటే నా ఋజువర్తనే కారణం. నా కొడుకువైన నువ్వు కూడా అలాగే వుండాలని కోరుకుంటాను. నేను రెండుమూడు రోజుల్లో వెళ్ళి శేషగిరిని చూసొస్తాను'' అన్నాడు.

'రేపు అతన్ని ఇంటర్వ్యూ చేసి క్వాలిఫైడ్ అయితే మంచి శాలరీ రికమెండ్ చెయ్యాలి' అనుకున్నాక మనసుమీద పెట్టిన బరువేదో తొలగిపోయి తేలికయిన భావన కలిగింది.

**-పి.వి. సుబ్బారాయుడు (సికింద్రాబాద్)**